


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 30-01-2026 సంపుటి : 07 సంచిక 257 పేజీలు : 8 వెల : రూ 3-00


# నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపే శుభవార్త



విజయవాడ, జనవరి 29, రోజు మొత్తం మగ్గం ముందు కూర్చుని చేతులతో బతుకును నేసే నేతన్నకు విద్యుత్ బిల్లు కూడా ఒక పెద్ద భారం. పెరిగిన ఖర్చులు, తగ్గిన ఆదాయాలతో ఎన్నో కుటుంబాలు చేనేత వృత్తిని వదిలేయాల్సిన పరిస్థితులు ఎదుర్కొన్నాయి. అలాంటి నేతన్నల కష్టాలను తేలిక చేయడానికి కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, ఏప్రిల్ 1 నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత ప్రకటించారు. ఈ పథకం ద్వారా మగ్గం ఉన్న నేతన్నలకు నెలకు 200 యూనిట్లు, మర మగ్గాలు ఉపయోగించే చేనేత కార్మికులకు నెలకు 500 యూనిట్లు ఉచితంగా అందించనున్నారు. దీని వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్ష మందికి పైగా నేతన్న కుటుంబాలకు నేరుగా ఆర్థిక ఊరట లభించనుంది. ఈ పథకం అమలుతో మగ్గం వాడే నేతన్నకు నెలకు సగటున రూ.720 వరకు, ఏడాదికి రూ.8,640 వరకు ఆదా కానుంది. మర మగ్గాలు ఉపయోగించే చేనేత కార్మికులకు నెలకు రూ.1,800, ఏడాదికి రూ.21,600 వరకు ఆర్థిక లబ్ధి కలుగుతుంది. మొత్తం మీద 93 వేల మగ్గాల కుటుంబాలు, 10,534 మర మగ్గాల కుటుంబాలు కలిపి 1,03,534 కుటుంబాలకు ఈ పథకం వర్తించనుంది. ఇందుకోసం ప్రభుత్వం ఏడాదికి రూ.85 కోట్లకు పైగా ఖర్చు చేయనుందని మంత్రి సవిత వెల్లడించారు. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు నెలకు రూ.4,000 పెన్షన్ అందిస్తుండగా, రాష్ట్రంలో ఇప్పటికే 87,280 మంది నేతన్నలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. పెన్షన్‌ను రూ.3,000 నుంచి రూ.4,000కు పెంచడంతో ఒక్కో నేతన్నకు ఏడాదికి రూ.12,000 అదనపు ఆదాయం లభిస్తోంది. అలాగే, ఆప్కో ద్వారా చేనేత సహకార సంఘాలకు గడిచిన రెండు నెలల్లో రూ.7 కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించింది. త్రిఫ్ట్ ఫండ్ తొలి విడతగా రూ.1.67 కోట్లను మంజూరు చేయగా, ఎన్‌హెచ్‌డీసీ ద్వారా నూలుపై 15 శాతం రాయితీ అందిస్తున్నారు. నేతన్నలకు ఇచ్చే ప్రాసెసింగ్ ఛార్జీలను కూడా పెంచినట్లు మంత్రి వెల్లడించారు. ఉపాధి పెంపుపై ప్రత్యేక దృష్టి నేతన్నలకు ఏడాది పొడవునా ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కో ఆప్టెక్స్, టాటా తనేరియా, బిర్లా ఆద్యం సంస్థలతో కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఆప్కో ద్వారా రెడీమేడ్ దుస్తుల విక్రయాలు పెరగడంతో నేతన్నలకు ఉపాధి అవకాశాలు విస్తరించాయని చెప్పారు. ఈ-కామర్స్ వేదికల ద్వారా చేనేత వస్త్రాలను విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. చేనేత పరిశ్రమను మరింత బలోపేతం చేసేందుకు విశాఖలో 5 ఎకరాల్లో రూ.172 కోట్లతో యూనిటీ మాల్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. మంగళగిరిలో మెగా టెక్స్‌టైల్ పార్కు, ధర్మవరంలో రూ.30 కోట్లతో మెగా క్లస్టర్, పిఠాపురం, ఎమ్మిగనూరు, రాయదుర్గం, మైలవరం, పామిడిలలో టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.10.44 కోట్లతో 10 మినీ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ చర్యల ఫలితంగా జాతీయ స్థాయిలో ప్రకటించిన ఓడీ ఓపీ అవార్డుల్లో రాష్ట్రానికి వచ్చిన 9 అవార్డుల్లో 4 అవార్డులు చేనేత ఉత్పత్తులకే దక్కాయని, చేనేత అభివృద్ధికి గాను రాష్ట్రానికి జాతీయ స్థాయిలో బంగారు పతకం కూడా లభించిందని మంత్రి సవిత తెలిపారు. గౌరవప్రదమైన జీవనమే లక్ష్యం నేతన్నలకు కేవలం సబ్సిడీలు కాదు... గౌరవప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి సవిత స్పష్టం చేశారు. అన్న ఎన్టీఆర్ కాలంలో మొదలైన చేనేతలకు అండగా నిలిచే పరంపరను నేడు సీఎం చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని చెప్పారు. ఉచిత విద్యుత్ పథకం నేతన్నల జీవితాల్లో నిజమైన వెలుగులు నింపుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఈ ప్రపంచానికి భారత్ ఒక ఆశాకిరణం : ప్రధాని మోదీ

బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా యూరోపియన్ యూనియన్ (ఇజ) తో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం గురించి ఆయన ప్రస్తావించారు. ఆ ఒప్పందం శుభసూచకమని చెప్పారు. రీఫార్మ్-పెర్ఫామ్-ట్రాన్స్‌ఫామ్ అంటూ బడ్జెట్ టోన్‌లో



ఆయన మాట్లాడారు. ప్రస్తుతం భారతదేశం రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్‌లో ముందుకెళ్తోందని, ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తున్నదని ప్రధాని మోదీ చెప్పారు. అలాగే సాంకేతికత మనుషులకు ప్రత్యామ్నాయం కాదని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించిందని తెలిపారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణమని, అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా భారత్ దూసుకెళ్తోందని అన్నారు. వికసిత్ భారత్ కోసం ఎంపీలు కృషి చేయాలని చెప్పారు. పెండింగ్ సమస్యలకు పరిష్కారాలు లభిస్తుండటంతో భారత్‌ను సుస్థిరదేశంగా ప్రపంచం చూస్తోందని ప్రధాని అన్నారు. ట్రేడ్ డీల్‌తో కొత్త మార్కెట్ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. వాటి నుంచి తయారీదారులు లబ్ధి పొందాలని కోరుతున్నానని, ఈయూలోని 27 దేశాలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలని పేర్కొన్నారు. మనం టెక్నాలజీతో పోటీపడతామని, దానిని అందిపుచ్చుకుంటామని, దాని సామర్థ్యాన్ని అంగీకరిస్తామని, అయితే అది మనుషులను భర్తీ చేయలేదని వ్యాఖ్యానించారు.

## అన్నీ అబద్ధపు ప్రచారాలే.. వైసీపీపై మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్

విజయవాడ, జనవరి 29: టీడీపీ ప్రభుత్వంలోనే మత్స్యకారులకు న్యాయం జరిగిందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రఅన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం అబద్ధాలు ప్రచారం చేసి ప్రజలను మోసం చేస్తోందని, కూటమి ప్రభుత్వంపై అన్యాయంగా నిందలు మోపుతున్నారని విమర్శించారు. హవాలా ద్వారా నగదు అందజేసినట్లు సమాచారముందని సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వార్తలు పెడతామని బెదిరిస్తున్నారని... ఈ మొత్తాన్ని ప్రజలు చూస్తున్నారని అన్నారు. ఇంకా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారంటూ



వ్యాఖ్యలు చేశారు.మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఇప్పుడు మనుగడకు అవకాశం లేదని, అందుకే రోజూ సమావేశాలు పెట్టి బురదజల్లాలని చూస్తున్నారని మంత్రి ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌తో పాటు వైసీపీ గత ప్రభుత్వంలో చేసిన స్కామ్‌లు బయటపడుతున్నాయని, వాటిని డైవర్ట్ చేయడానికే కొంతమంది నాయకులు ఇలాంటి మాటలు వాడుతున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరు నిజంగా పని చేస్తున్నారో ప్రజలు ఆలోచించాలని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# ఫిబ్రవరి 14న ఏపీ బడ్జెట్

విజయవాడ, జనవరి 29,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 11వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. సుమారు నెల రోజుల పాటు, అంటే మార్చి 12 వరకు ఈ సమావేశాలు అత్యంత సుదీర్ఘంగా సాగనున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టబోతున్న పూర్తి స్థాయి వార్షిక బడ్జెట్ కావడంతో, దీనిపై అటు రాజకీయ వర్గాల్లోనూ, ఇటు సామాన్య ప్రజానీకంలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. సమావేశాల తొలి రోజైన ఫిబ్రవరి 11న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. గవర్నర్ ప్రసంగం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ భవిష్యత్తు ప్రణాళికలు, గత ఏడాది సాధించిన విజయాలను ప్రభుత్వం వివరించనుంది.రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తుకు దిక్సూచిగా నిలిచే 2026?27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రధాన బడ్జెట్‌ను ఫిబ్రవరి 14న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజున సాగు రంగం కోసం ప్రత్యేకంగా రూపొందించిన వ్యవసాయ బడ్జెట్ ను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సమర్పించనున్నారు. ఉమ్మడి బడ్జెట్‌తో పాటు వ్యవసాయ బడ్జెట్‌ను కూడా అదే రోజు ప్రవేశపెట్టడం ద్వారా రైతాంగానికి ఇచ్చే ప్రాధాన్యతను ప్రభుత్వం చాటనుంది. ముఖ్యంగా ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ పథకాలకు కేటాయింపులు,




అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టులకు నిధుల సర్దుబాటు ఈ బడ్జెట్‌లో ప్రధానాంశాలుగా ఉండనున్నాయి.ఈ సమావేశాలు కేవలం ఆర్థిక లెక్కలకే పరిమితం కాకుండా, రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలతో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. సుమారు 30 రోజుల పాటు సాగే ఈ బడ్జెట్ కసరత్తులో వివిధ శాఖల పద్దులపై చర్చలు, ప్రభుత్వ బిల్లుల ఆమోదం వంటి కార్యక్రమాలు ఉంటాయి.

## గడిచిన ఏడాది కంటే ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం : ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో ఆర్థికసర్వే ను ప్రవేశపెట్టారు. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) జీడీపీ వృద్ధిరేటు 6.8-7.2 గా అంచనా వేస్తూ.. గత ఏడాది కంటే ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. భారత ఆర్థిక వ్యవస్థ ఈజ27లో సుమారు 6.8?7.2% వరకు పెరగనున్నట్లు ఆర్థిక సర్వేలో అంచనా వేశారు. దృఢమైన మాక్రో ఫండమెంటల్స్, సంస్కరణలు ఈ వృద్ధికి బలం ఇస్తున్నాయని పేర్కొన్నారు.దవ్యోల్బణం మొత్తం మీద స్థిరంగా ఉండవచ్చునని, ముఖ్యంగా ఆహారం, ఇంధన ధరలు కంట్రోల్‌లోనే ఉంటాయని ఆర్థిక సర్వే అంచనా వేసింది. రాజకోశ లోటు తగ్గే దిశగా ఉందని, ఆర్థిక పరిమితికి కట్టుబడి ఉందని పేర్కొంది. తయారీ, సేవల రంగం, గిగ్ ఎకానమీ విభాగాల్లో ఉద్యోగ సృష్టి మెరుగుపడినట్లు సర్వే సూచిస్తున్నది.భారత్?యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఈుం) కుదిరిందని, దీనివల్ల ఎగుమతులు, పోటీతత్వం పెరగనున్నాయని మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. 'మేక్ ఇన్ ఇండియా 2.0' పై దృష్టి కేంద్రీకరించి.. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, పునరుత్పాదక శక్తి రంగాలకు ప్రత్యేక ప్రోత్సాహాలు అందిస్తున్నట్లు తెలిపారు.డిజిటల్ పేమెంట్లు, ఫిన్‌టెక్, ంఎ వినియోగం వేగంగా పెరుగుతూ.. భారత్‌ను ప్రపంచస్థాయి టెక్ హబ్‌గా మలుస్తున్నాయని అన్నారు. సౌర, వాయు, హైడ్రజన్ వంటి గ్రీన్ ఎనర్జీపై దృష్టి సారించి.. స్థిరమైన వృద్ధికి అనుకూలంగా మద్దతు కొనసాగుతోందని చెప్పారు. కాగా ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.




# సంపాదకీయం

శుక్రవారం 30-01-2026

## ధనవంతుల ఆస్తిగా బంగారం మారుతుందా

పెరుగుతున్న బంగారం ధరలు సరికొత్త రికార్డులు క్రియేట్ చేస్తున్నాయ్. బంగారం సాధారణ ప్రజలకు అందుబాటులో లేకుండా పోయి ధనవంతుల ఆస్తిగా మారే సమయం వస్తుందని ఋషి బ్రహ్మంగారు సంవత్సరాల క్రితం అంచనా వేశారన్నది సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న మాట. బంగారం ధరల ఈ పెరుగుదల ఇంకా ఎంతకాలం కొనసాగుతుంది? ఈ పెరుగుదల వెనకున్న కారణాలేంటి ? ప్రస్తుతం బంగారంలో పెట్టుబడి పెట్టడం సురక్షితమేనా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బంగారం ధరలు సామాన్యులకు అందనంతగా పెరుగుతున్నాయని బ్రహ్మంగారు చాలా కాలం క్రితమే అంచనా వేశారు. భారతీయ సమాజానికి బంగారం కేవలం ఒక లోహం మాత్రమే కాదు ఇది సంప్రదాయం, విశ్వాసం , శుభంతో కూడా ముడిపడి ఉంది. " బంగారం ఎప్పుడూ దుమ్ముగా మారదు " అని ఒక సామెత ఉంది. అందుకే ప్రజలు బంగారాన్ని కేవలం ఆభరణాలుగా లేదా లోహంగా మాత్రమే కాకుండా పెట్టుబడిగా మన్నికైన ఆస్తిగా కూడా చూస్తారు. శతాబ్దాలుగా బంగారాన్ని సాంప్రదాయ ఆర్థిక వస్తువుగా పరిగణిస్తున్నారు. భారతీయ సంప్రదాయం, హిందూ సంస్కృతిలో దీనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. మంగళసూత్రాలు, గాజులు ధరించడం భారతీయ వివాహిత మహిళల విశ్వాసం. ఇటీవల బంగారం ధరలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. బంగారం మెరుపు ఎప్పుడూ వార్తల్లో ఉంటుంది, కానీ ఈ రోజుల్లో, దాని ధరలు నిరంతరం పెరుగుతుండటం చర్చనీయాంశంగా మారుతోంది. బంగారం ధరలు ప్రతిరోజూ కొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. కానీ బంగారం సాధారణ ప్రజలకు అందుబాటులో లేకుండా పోయి ధనవంతుల సొత్తుగా మారే సమయం వస్తుందని బ్రహ్మంగారు సంవత్సరాల క్రితం అంచనా వేశారట. ప్రస్తుత బంగారం ధరను చూస్తే, బ్రహ్మంగారు మాటలు ఇప్పుడు చాలావరకు నిజమయ్యాయనే చెప్పుకోవాలేమోచాలా సంవత్సరాల క్రితం కాలజ్ఞానం రాసిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దక్షిణ భారతదేశానికి గొప్ప జ్ఞాని , దార్శనికుడిగా భావిస్తారు. బంగారం ధరతో సహా ఆయన అంచనాలు చాలా క్రమంగా నిజమవుతున్నాయి. బంగారం ధర చాలా పెరుగుతుందని, మహిళలు బంగారానికి బదులుగా ఇతర, చౌకైన పదార్థాలతో తయారు చేసిన నగలను ధరించడం ప్రారంభిస్తారని బ్రహ్మంగారు ముందే అంచనావేశారు. అప్పట్లో ఇది సాధ్యమయ్యేపనేనా? ఇదొక ఊహ మాత్రమే అనిపించినా ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే అలానే ఉంది. బంగారం కొనుగోళ్లు సామాన్యులకు భారంగా మారుతున్నాయి. పెరుగుతున్న బంగారం ధరలు ఇప్పుడు వివాహాలు, పండుగలు , సాంప్రదాయ షాపింగ్‌పై ప్రభావం చూపుతున్నాయి. ద్రవ్యోల్బణం కారణంగా, ప్రజలు ఇప్పుడు తక్కువ బరువు లేదా ఇతర లోహాలతో తయారు చేసిన ఆభరణాల వైపు మొగ్గు చూపుతున్నారు. బంగారం ధర పెరుగుతూనే ఉంది. ప్రస్తుతం, 24 క్యారెట్ల బంగారం ధర ?1,62,100, 22 క్యారెట్ల బంగారం ధర ?1,48,600, 18 క్యారెట్ల బంగారం ధర ?1,21,610. నగరం , రోజును బట్టి ధరల్లో చిన్న చిన్న మార్పులుంటాయపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కాలజ్ఞానంలో భవిష్యత్ గురించి చాలా అంశాలు పద్యాలు, వచనాల రూపంలో చెప్పారు. అయితే బంగారం గురించి నేరుగా, స్పష్టంగా ధరలు పెరగడం గురించి ప్రత్యేకంగా లేదనే వాదనలు ఉన్నాయి. వాస్తవానికి బంగారం, ధరలుఅమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ విధానాలు స్టాక్ మార్కెట్‌లో అనేక ఒడిదొడుకులకు కారణమయ్యాయి. ఫలితంగా, పెట్టుబడిదారులు బంగారం, వెండి వంటి లోహాలపై పెట్టుబడులు పెట్టేందుకు మొగ్గుచూపుతున్నారు. వెనెజ్వెలా అధ్యక్షుడు నికోలస్ మదురో నిర్బంధం తర్వాత బంగారం ధరలు పెరిగాయి. అలాగే, ఇరాన్ నిరసనకారులను హింసాత్మకంగా అణచివేస్తున్నారంటూ ట్రంప్ ఆ దేశ ప్రభుత్వంపై బెదిరింపులకు దిగారు. గ్రీన్‌లాండ్ స్వాధీనం గురించి కూడా ప్రస్తావించారు. సుంకాలు విధిస్తామంటూ యూరోపియన్ యూనియన్ దేశాలపై కూడా ఆయన బెదిరింపులకు దిగారు. వైట్‌హౌస్ నుంచి కొనసాగుతున్న ఈ అనిశ్చితి మార్కెట్లను భయాందోళనకు గురిచేస్తోంది. చైనాతో వాణిజ్య ఒప్పందంపై సంతకం చేస్తే 100 శాతం సుంకాలు విధిస్తామంటూ గత శనివారం డోనల్డ్ ట్రంప్ కెనడాను హెచ్చరించారు. అయితే, తమకు అలాంటి ఉద్దేశం లేదని కెనడా ఆ తర్వాత పేర్కొంది. ఇవన్నీ పెట్టుబడిదారులను భయాందోళనకు గురిచేశాయి. ప్రపంచంలో ఏవైనా యుద్ధాలు, దురాక్రమణ, రాజకీయంగా భారీ ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో ప్రజలు తమ డబ్బును స్టాక్ మార్కెట్ లేదా అలాంటి ఇతర ప్రమాదకరమైన ఆస్తుల నుంచి వెనక్కుతీసుకుని.. బంగారం వంటి సంప్రదాయ, సురక్షిత ఆస్తులవైపు మళ్లించేందుకు మొగ్గుచూపుతారు. ఈ అనిశ్చితి, ప్రపంచ రాజకీయ ఉద్రిక్తతల కారణంగా పెట్టుబడిదారులు బంగారం వైపు మొగ్గుచూపారు. ఈ మొగ్గు బంగారం డిమాండ్‌ను పెంచడంతో పాటు ధరలు వేగంగా పెరగడానికి కారణమైంది. అలాగే, 2025లో ట్రంప్ చాలా దేశాలపై సుంకాలు విధించిన సమయంలోనూ పెట్టుబడిదారులు "సురక్షిత పెట్టుబడులకు" మళ్లారు. ఫైనాన్షియల్ మార్కెట్లు నష్టాల బాటపట్టినా కూడా తమ పెట్టుబడుల విలువ తగ్గకుండా నిలుపుకునే ఆస్తులను "సురక్షిత పెట్టుబడులు" (సేఫ్ హెవెన్స్)గా వ్యవహరిస్తారు. క్లిష్టతర పరిస్థితుల్లోనూ వీటి విలువ పెరుగుతుంటుంది. సాధారణంగా, అమెరికన్ డాలర్ బలహీనపడితే.. బంగారం ధరలు పెరుగుతాయి.

## కులగణన విషయంలో మాట తప్పిన బీజేపీ

### కల్వకుంట్ల కవిత



హైదరాబాద్. దేశ వ్యాప్తంగా జనగణన, కులగణన పై ఎక్సర్ సైజ్ జరుగుతోంది. నిజానికి పదేళ్ల కు ఒకసారి జనగణన చేయాలి. 2021 లో జనగణన చేయాల్సి ఉండే. కానీ కోవిడ్ కారణంగా జనగణన చేయలేదని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. గురువారం బంజారాహిల్స్ ఖాజా మాన్షన్ లో జరిగిన జాతీయ జన గణనలో కులగణన – సమగ్ర చర్చ రౌండ్ టేబుల్ సమావేశం లో ఆమె మాట్లాడారు. కవిత మాట్లాడుతూ ఐతే కులగణన పై అన్ని రాష్ట్రాల్లో డిమాండ్ రావటంతో కేంద్రం అందుకు అంగీకరించింది. నిజానికి కులగణన చేయాలన్న బుద్ధి బీజేపీ రావటం మమ్మల్ని ఆశ్చర్యపరించింది. జనగణన చేసినప్పుడే ఏ వర్గం ఎంత ఉంది? వారికి బడ్జెట్, ఉద్యోగ అవకాశాలు ఎలా ఉంటాయన్నది తెలుస్తుంది. కులగణనకు కేంద్రం ముందుకు రావటంతో సంతోషించాం. కానీ ఎప్పుడైతే డాక్యుమెంట్ విడుదల చేశారో అప్పుడే వాళ్ల బుద్ధి బయట పడింది. ఎస్సీ, ఎస్టీ ల కాలం పెట్టారు. ఓబీసీ లేకుండా కులం అనే కాలం మాత్రమే డాక్యుమెంట్ లో పెట్టారు. దీని ద్వారా భారతీయ జనతా పార్టీ...భారత ప్రజలను మోసం చేస్తోందని అన్నారు. కులాల విషయంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా కులాలను పిలుస్తారు. నన్నే తీసుకుంటే నేను వెలమ. తెలంగాణలో ఓసీ, మహారాష్ట్రలో ఎస్సీ, ఏపీ లో బీసీని. చిన్న సంఖ్యలో ఉన్న కులానికే ఇన్ని వైరుధ్యాలు ఉన్నాయి. మరి 56 శాతం ఉన్న బీసీల విషయంలో ఎంత గందరగోళం ఉంటుందో ఆలోచించాలి. గతంలో అగ్రకులాల్లో పేదలకు రిజర్వేషన్లు ఇచ్చారు. వాళ్లు ఏ కేటగిరీలో వస్తారో చెప్పలేదు. ఇవ్వాళ మన రౌండ్ టేబుల్ సమావేశానికి అన్ని కమ్యూనిటీల వాళ్లు వచ్చారు. మనం ఇచ్చే అభిప్రాయం రిజర్వేషన్ల విషయంలో కేంద్రానికి సూచికలా ఉండాలి. బీజేపీ కులగణన విషయంలో ఇచ్చిన మాట తప్పినట్లు స్పష్టంగా తెలుస్తోంది. అన్ని రాష్ట్రాల్లో ఈ అంశంపై చర్చ జరుగుతోంది. తెలంగాణ నుంచి మన అభిప్రాయం కూడా ఇవ్వాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాం. తెలంగాణలో ఉన్న కులాలు, వాటి ఉపకులాల నివేదిక జాగృతి సిద్ధం చేస్తుంది. నిజానికి ఈ పని ప్రభుత్వమే చేయాలి. కానీ వాళ్లకు చిత్తశుద్ధి లేదు. అందుకే మేము అందరినీ ఒపీనియన్స్ తీసుకోవాలని నిర్ణయించాం. తెలంగాణ థింక్స్, ఇండియా ఫాలోస్ నెక్ట్స్ అనే విధంగా మనం ఉంటాం. కులగణన విషయంలోనూ మనం అదే విధంగా నివేదికను కేంద్రానికి ఇద్దాం. ప్రతి కులానికి అన్ని హక్కులు సాధించుకునేలా ప్రయత్నం చేద్దాం. ఇలాంటి అంశంలో రాజకీయ పార్టీల పాత్ర కీలక. కచ్చితంగా ఈ అంశంపై ప్రతి పార్టీకి ఒక స్టాండ్ ఉండాలి. కానీ బీఆర్ఎస్ మాత్రం ఈ విషయంలో ఏమీ మాట్లాడటం లేదు. కాంగ్రెస్ పరిస్థితి అంతే. బీజేపీయే డాక్యుమెంట్ విడుదల చేసింది. కనుక వాళ్లు ఆ డాక్యుమెంట్ గా మద్దతుగా మాట్లాడుతున్నారు. కానీ అన్ని పార్టీలు కూడా తమ స్టాండ్ ఏంటో చెప్పాల్సిందేనని అన్నారు.

## రైతుల నోట్లో మట్టి కొట్టి: బీరు ఫ్యాక్టరీలకు నీళ్లిస్తారా.?

### మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట , కాంగ్రెస్ పాలనలో రైతులకు భరోసా లేదు పెట్టుబడి సాయానికి దిక్కులేదు. బ్రేకులు లేని బస్సులా కాంగ్రెస్ పాలన. వెంటనే రైతు బంధు, బోనస్, పంట నష్టం డబ్బులు విడుదల చేయాలి. సిద్దిపేట మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు. హరీష్ రావు కామెంట్స్:కేంద్ర ప్రభుత్వం కందులకు రూ. 8,000 మద్దతు ధర నిర్ణయించింది. దళారులను నమ్మి మోసపోకుండా రైతు సోదరులంతా ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. మన దేశంలో నూనె గింజలు, పప్పు దినుసుల కొరత ఉంది. అందుకే రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించి వరికి ప్రత్యామ్నాయంగా సన్ ఫ్లవర్, ఆయిల్ పామ్, పప్పు దినుసులు సాగు చేస్తే భూసారం పెరుగుతుంది, చీడపీడలు తగ్గుతాయి, అధిక లాభాలు వస్తాయి. రాష్ట్రంలో రైతుల పరిస్థితి చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది. రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఎరువుల కోసం మళ్ళీ చెప్పులు లైన్లో పెట్టే రోజులొచ్చాయి. బీజేపీ ప్రభుత్వం సబ్సిడీలకు కోత పెట్టాలని ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తోంది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీలో పూర్తిగా విఫలమైంది. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఏనాడూ ఎరువులకు కొరత రాలేదు. కరోనా వచ్చినా, నోట్లు రద్దయినా రైతులకు ఇబ్బంది రాలేదు. కానీ కాంగ్రెస్ వచ్చాక మళ్ళీ ఎరువుల కోసం తెల్లవారు జామున 3 గంటలకు వచ్చి క్యూలైన్లలో చెప్పులు పెట్టి నిలబడే చీకటి రోజులను తీసుకువచ్చారు. యూరియా దొరక్క రైతులు ప్రైవేటులో అధిక ధరలకు లిక్విడ్ ఎరువులు కొంటూ నష్టపోతున్నారు. ఫిబ్రవరి వచ్చినా రైతు బంధు జాడ లేదు. యాసంగి సాగు పనులు సాగుతున్నాయి. దుక్కి దున్ని, నాట్లు వేసి, కలుపు తీసి ఎరువులు వేసే సమయం ఇది. కేసీఆర్ ఉన్నప్పుడు డిసెంబర్ లోనే రైతు



బంధు టింగు టింగుమని ఫోన్లలో మోగేది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దిశానిర్దేశం లేదు. రైతు భరోసా ఎప్పుడు ఇస్తారు? ఎంత ఇస్తారు? 15 వేలా? 12 వేలా? ఎన్ని ఎకరాలకు ఇస్తారు? అనే దానిపై స్పష్టత లేదు. రైతులు వడ్డీలకు తెచ్చి పెట్టుబడి పెడుతున్నారు. ఆ మిత్తీల భారం రైతుల మీదే పడుతోంది. రైతులకు నీళ్లు బంద్..బీరు ఫ్యాక్టరీలకు నీళ్లు మాత్రం ఫుల్. మెదక్ జిల్లాలో రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. సింగూరు ప్రాజెక్టు కింద 40 వేల ఎకరాలు, గణపురం ప్రాజెక్టు కింద 30 వేల ఎకరాలు..మొత్తం 70 వేల ఎకరాలకు క్రాప్ హాలిడే ప్రకటించారు. కారణం అడిగితే రిపేర్లు ఉన్నాయి, నీళ్లు లేవు అంటున్నారు. రైతులకు ఇవ్వడానికి లేని నీళ్లు బీరు ఫ్యాక్టరీలకు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఎక్సైజ్ శాఖ కార్యదర్శి స్వయంగా వచ్చి బీరు ఫ్యాక్టరీలకు నీళ్లు ఆపొద్దు, ఫుల్ గా ఇవ్వండి అని ఆదేశాలు ఇస్తున్నారు. మీకు రైతుల కంటే బీరు ఫ్యాక్టరీల ఓనర్లు ఇచ్చే లంచాలు, కమిషన్లే ముఖ్యమా? రైతులు లంచాలు ఇవ్వరని వారి పంటలను ఎండబెడతారా? కేసీఆర్ పాలనలో ఎప్పుడూ క్రాప్ హాలిడే లేదు. మీకు బీరు ఫ్యాక్టరీల మీద ఉన్న ప్రేమ రైతుల మీద లేదు. హెలికాప్టర్లో వచ్చి హామీలిచ్చారు. పైసా విడుదల చేయలేదు, పోయిన వానాకాలంలో వడగండ్ల వాన వల్ల పంట నష్టపోతే, ముఖ్యమంత్రి హెలికాప్టర్లో వచ్చి ఎకరానికి 10 వేలు ఇస్తామని చెప్పారు. ఏడాది గడిచింది. ఇప్పటికీ ఒక్క పైసా ఇవ్వలేదు. మొన్నటి తుఫాను నష్టానికీ పరిహారం లేదు. బోనస్ పైసలు సగం మందికే ఇచ్చారు, మిగతా వారికి దిక్కులేదు. పోయిన యాసంగి బోనస్ 1100 కోట్లు పెండింగ్ ఉంది. లేదంటే రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరిస్తున్నాను.

## యూజీసీ కొత్త రూల్స్‌పై సుప్రీం కోర్టు స్టే.. తిరోగమనం వైపు వెళ్తున్నామా అని ప్రశ్న

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఇటీవల విడుదల చేసిన కొత్త రూల్స్‌పై సుప్రీంకోర్టు గురువారం స్టే విధించింది. 'ఈక్విటీ రెగ్యులేషన్స్' పేరుతో యూజీసీ ఈ నెల 13న విడుదల చేసిన కొత్త నిబంధనలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా రూల్స్ అమలుపై స్టే విధిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని బెంచ్ కేంద్ర ప్రభుత్వంతో పాటు యూజీసీకి నోటీసులు జారీ చేసింది. తాజా రూల్స్ స్పష్టంగా లేవని, ఇవి సమాజాన్ని విడదీసేలా లేదా సమాజంలో అలజడి సృష్టించే ప్రమాదం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. "75 ఏళ్ల స్వతంత్ర భారతంలో మనం వర్గాలులేని సమాజాన్ని నిర్మించామా.. లేక సమాజాన్ని మళ్లీ తిరోగమనం వైపు తీసుకెళ్తున్నామా..? తమ సంస్కృతిని పాటిస్తున్న దక్షిణాది వారిపై, ఈశాన్య రాష్ట్రాల విద్యార్థులపై ఇంకా ర్యాగింగ్ చేస్తున్నాం. వారిపై కామెంట్ చేస్తున్నాం. ఇంకా మీరు ప్రత్యేక హాస్టళ్ల గురించి అడుతున్నారు. అదృష్టవశాత్తు మన దేశంలో కులాంతర వివాహాలు జరుగుతున్నాయి. హాస్టళ్లలో అందరూ కలిసే ఉంటున్నారు. అమెరికాలోలాగా నల్లజాతీయులకు, శ్వేత జాతీయులకు వేర్వేరు పాఠశాలలున్నట్లు.. మనం విభజన కలిగిన పాఠశాలలవైపు వెళ్లడం లేదు" అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో కొత్త రూల్స్ అమలు నిలిపివేసింది. తదుపరి ఆదేశాలిచ్చే వరకు 2012 నాటి పాత మార్గదర్శకాలే కొనసాగుతాయని స్పష్టం చేసింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా యూజీసీ న్యూ రూల్స్‌కు వ్యతిరేకంగా జనరల్ కేటగిరి విద్యార్థులు, పౌరులు ఉద్యమం చేస్తున్న సంగతి తెలిసిందే. రోహిత్ వేముల, పాయల్ తద్వి వంటి బలహీనవర్గాల విద్యార్థుల ఆత్మహత్యల నేపథ్యంలో.. యూనివర్సిటీ క్యాంపస్‌లలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ,మహిళల రక్షణ కోసం యూజీసీ 'ఈక్విటీ రెగ్యులేషన్స్ 2026' పేరుతో కొత్త రూల్స్ తీసుకొచ్చింది. దీనిలో భాగంగా ప్రత్యేక కమిటీలు ఏర్పాటై.. వాటిలో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ సభ్యులు తప్పనిసరిగా ఉంటారు. అలాగే ఈ నిబంధనలు పాటించని యూనివర్సిటీలు, విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేస్తారు. అయితే, ఈ నిబంధనల వల్ల తమకు అన్యాయం జరుగుతుందని జనరల్ కేటగిరి విద్యార్థులు మండిపడుతున్నారు. దేశవ్యాప్తంగా ఆందోళనలకు దిగుతున్నారు. మరోవైపు ఈ రూల్స్‌ను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన వారు సమర్థిస్తున్నారు.

## బీఆర్ఎస్‌లోకి దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ కేతావత్ మంజ్య నాయక్



దేవరకొండ, జనవరి 29 : బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి పట్టణ ప్రజల్లో అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పార్టీ శ్రేణులకు సూచించారు. గురువారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నుండి దేవరకొండ మాజీ మున్సిపల్ ఛైర్మన్ కేతావత్ మంజ్య నాయక్, కేతావత్ రూప్ల, భవానీ శ్రీధర్ తోపాటు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి రవీంద్రకుమార్ గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీలో వరుస చేరికలు కొనసాగుతుండడంపై హర్షం వ్యక్తం చేశారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ సర్కార్ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై నమ్మకంతో, గతంలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలు ఫలితంగా రాష్ట్ర ప్రజలు గులాబీ పార్టీ వైపునకు ఆకర్షితులవుతున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష అన్నారు. బీఆర్ఎస్ తోనే దేవరకొండ నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గ అభివృద్ధి ఎక్కడికక్కడ నిలిచిపోయిందన్నారు. ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేయాలని, బీఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ నేతలు నేనావత్ కిషన్ రెడ్డి, కేతావత్ బిల్యా నాయక్, మండలాధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, నీల రవికుమార్, బొడ్డుపల్లి కృష్ణ, పగిడిమర్రి నాగరాజు, జమీర్ బాబా, నేనావత్ నాగార్జున, సంతోష్, జైపాల్ పాల్గొన్నారు.

## 23 మంది విద్యార్థులకు అస్వస్థత.. దావత్‌లకెళ్లి పప్పుచారు తీసుకొచ్చారన్న విద్యార్థి



సంగారెడ్డి : మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వెలుగుచూసింది. మధ్యాహ్నం భోజనం తిన్న తర్వాత ఫుడ్ పాయిజన్ కావడంతో కడుపునొప్పితో 23 మంది విద్యార్థులు అస్వస్థతకు లోనయ్యారు. దీంతో పాఠశాల సిబ్బంది వెంటనే అప్రమత్తమై విద్యార్థులను నారాయణ ఖేడ్ ప్రభుత్వాసుపత్రికి తరలించింది. డాక్టర్లు విద్యార్థులకు చికిత్సనందిస్తున్నారు. కాగా ఈ ఘటనపై విద్యా, వైద్య అధికారులు విచారణ ప్రారంభించారు. విద్యార్థులను ఇదే విషయమై అడుగగా.. ఆ రోజు తొట్టెల కార్యక్రమం ఉండే. అక్కడి నుంచి గరం చేసుకుని తీసుకొచ్చి మాకు పెట్టిర్రు అని ఓ విద్యార్థి చెప్పాడు. ఏం తిన్నరని మరో విద్యార్థినిని అడిగితే.. పప్పు చారు అని.. దావత్‌లకెళ్లి తీసుకొచ్చి పెట్టిర్రని చెప్పింది. టీచర్ తన మనవడిని ఇంటికి తీసుకెళ్లి చారు తీసుకొచ్చిందంటూ ఓ మహిళ ఆగ్రహం వ్యక్తం చేసింది. మధ్యాహ్న భోజనం పట్ల స్కూల్ సిబ్బంది నిర్లక్ష్యం ఎలా ఉందో తాజా ఘటన అద్దం పడుతోంది.

## జనం మధ్యకు సమ్మక్క

వరంగల్, జనవరి 29ఆసియాలోనే అతిపెద్ద గిరిజన మహాజాతర మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర వైభవంగా జరుగుతోంది. కోట్లాది భక్తుల ఆరాధ్య దైవాలైన వనదేవతల కొలువుతో ములుగు జిల్లాలో ఉన్న అటవీప్రాంతం జనసంద్రమైంది. జనవరి 28 బుధవారం సాయంత్రం సారలమ్మ గద్దెపై కొలువుదీరడంతో జాతరకు అంకురార్పణ జరిగింది. భక్తుల జయజయధ్వానాలు, ఆదివాసీ వాయిద్యాల హోరు మధ్య మేడారం పులకించిపోయింది. మేడారం జాతర ప్రారంభానికి వారం ముందు నుంచే మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు.. జాతర మొదటిరోజు సారలమ్మ రాకను చూసి తరించేందుకు పిల్లాపాపలతో తరలివచ్చారు. కన్నెపల్లిలోని సారలమ్మ ఆలయంలో ఉదయం నుంచే పూజలు నిర్వహించారు... సాయంత్రం వేళ అమ్మవారి ప్రతిరూపమైన పసుపు, కుంకుమలను మొంటెలో (వెదురు బుట్ట) ఉంచి మేడారానికి తీసుకొచ్చారు. సోలం వెంకటేశ్వర్లు పట్టిన హనుమాన్ జెండా నీడన అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ క్రతువులో 'వరం పట్టడం' అనే భక్తి ప్రక్రియ ప్రత్యేక ఆకర్షణ అని చెప్పుకోవాలి. సంతాన భాగ్యం కోసం, కోరిన కోర్కెలు నెరవేరేందుకు మహిళలు ఆలయ మెట్ల నుంచి సుమారు వంద మీటర్ల మేర భూమిపై మోకరిల్లుతారు.. అమ్మవారిని మోస్తున్న పూజారులు వారిపై నుంచి నడుచుకుంటూ వెళ్లిన దృశ్యం భక్తులను పులకింపజేసింది. దారంతా కోళ్లను బలిస్తూ వనదేవతలకు స్వాగతం పలికారు. జంపన్నవాగుదాటుకుని మేడారం చేరుకుని...అప్పటికే సిద్ధంగా ఉన్న పగిడిద్దరాజు, గోవిందరాజులతో కలిసి సారలమ్మను గద్దెపైకి తీసుకొచ్చారుసమ్మక్క భర్త పగిడిద్దరాజు గంగారం మండలం పూనుగొండ్ల నుంచి పెళ్లికొడుకుగా ముస్తాబై కాలినడకన అడవి మార్గంలో మేడారానికి చేరుకున్నారు. జాతర మొదటి రోజు ఉదయానికే మేడారం చేరుకున్న పగిడిద్దరాజు...ఆలయం వద్ద సమ్మక్క రాకకోసం వేచి చూశారు. సాధారణంగా మొదటి రోజు సాయంత్రానికి సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజును ప్రతిష్టిస్తారు..కానీ ఈ ఏడాది అనుకోని కారణాలతో ఆలస్యంగా గద్దెలపైకి చేరారు.

# పీలా బ్రదర్స్ పొలిటికల్ వార్

విశాఖపట్టణం, జనవరి 29, ఉమ్మడి విశాఖ జిల్లాలో పీలా ఫ్యామిలీ టీడీపీకి నమ్మిన బంటు వంటిది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీనే నమ్ముకుని రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారు. పీలా మహలక్ష్మీ నాయుడు దగ్గరి నుంచి టీడీపీ అధిష్టానం కూడా ఆ ఫ్యామిలీకి చాలా ఇంపార్టెన్స్ ఇస్తూ వస్తోంది. విశాఖ జిల్లాలో గవర సామాజికవర్గం నుంచి అత్యంత బలమైన నాయకత్వంగా ఉన్నారు పీలా ఫ్యామిలీ. మహలక్ష్మీ నాయుడు తర్వాత ఆయన కుమారులు రాజకీయాల్లోకి వచ్చారు. వ్యాపార వ్యవహారాలు సాగిస్తూ పాలిటిక్స్‌లో యాక్టీవ్‌గా ఉంటున్నారు. పీలా శ్రీనివాసరావు ప్రస్తుతం గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ మేయర్‌గా ఉన్నారు. పీలా గోవింద్ అనకాపల్లి ఎమ్మెల్యేగా గతంలో పని చేసి ప్రస్తుతం అర్బన్ ఫైనాన్స్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పోస్ట్‌లో కొనసాగుతున్నారు.అయితే విశాఖ పాలిటిక్స్‌లో పీలా బ్రదర్స్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారిపోయారు. క్యాడర్ మీద, కిందిస్థాయి నేతలపై చిర్రుబుర్రులాడుతూ..పెద్ద పెద్ద బహిరంగ వేదికలపై రచ్చ చేస్తూ టాక్ ఆఫ్ ది కాంట్రవర్సీగా ఉంటున్నారట. ఈ మధ్యే హోంమంత్రి అనిత అనకాపల్లి జిల్లాలో పర్యటించారు. ఆమె తిరుగు ప్రయాణమైన సమయంలో తన అనుచరులుతో కలిసి అనితతో మాట్లాడేందుకు పీలా గోవింద్ ప్రయత్నాలు చేశారు. అయితే తన బిజీ షెడ్యూల్ కారణంగా పీలా గోవింద్‌ను గమనించకుండా హోంమంత్రి కారెక్కి వెళ్లిపోయారుతాను పిలిచినా సరే కనీసం ఖాతరు చేయకుండా కారెక్కి వెళ్లిపోవడమేంటని పీలా గోవింద్ హోంమంత్రి అనితకు నేరుగా ఫోన్ కాల్ చేశారు. తన క్యాడర్ ముందు స్పీకర్ పెట్టి మాట్లాడారు. తాను మాజీ ఎమ్మెల్యేనని, లెక్క చేయకుండా వెళ్లిపోవడం ఏంటని రుసరుసలాడారు. దీంతో అనిత పరిస్థితిని వివరించి సర్ధి చెప్పుకోవాల్సి వచ్చింది. తన అనుచరుల ముందు తనకు అవమానం జరిగిందంటూ పీలా గోవింద్ నానా యాగీ చేయడం చర్చనీయాంశంగా మారింది.ఇగో విషయంలో సోదరుడు పీలా గోవింద్‌కు తానేం తక్కువ కాదంటూ మేయర్ పీలా శ్రీనివాసరావు కూడా రెచ్చిపోయారు. విశాఖ ఉత్సవ్ ప్రారంభోత్సవ వేడుకలకు రాష్ట్ర మంత్రులు, జిల్లా ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అయితే ప్రారంభోత్సవ సమయంలో వేదికపై సీట్ల సర్దుబాటులో భాగంగా కలెక్టర్ హరేందిర ప్రసాద్..జోక్యం చేసుకుని మేయర్ పీలా శ్రీనివాసరావును మరో చోటకు మారాలని సూచించారు. అంతే వెంటనే మేయర్ ఒంటికాలిపై లేచి కలెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ మేయర్ అంటే కనీసం గౌరవం లేదా.? నన్నే సీటు మారమంటారా.? ప్రొటోకాల్ తెలియదా.? నీ సంగతి చూస్తా అంటూ వార్నింగ్ ఇచ్చారు. కలెక్టర్ సర్ధి చెప్పబోయినా సరే పీలా శ్రీనివాసారవు ఏమాత్రం పట్టించుకోలేదు. వేదికపై నుంచి కిందకు వెళ్లిపోయారు. ఉత్సవ్ ఓపెనింగ్‌కు వచ్చిన ప్రజలు, అటు ప్రజాప్రతినిధులు మేయర్ గారి దూకుడును చూసి విస్తుపోయారట.పీలా సోదరులు ఇలా చిందులేయడం ఇదేం కొత్త కాదంట. ఎన్నికల టైమ్‌లో టీడీపీ అధిష్టానం అనకాపల్లి ఎమ్మెల్యే సీటును జనసేనకు కేటాయించడంతో అప్పటి టికెట్ ఆశావహుడు పీలా గోవింద్ చేసిన రచ్చ అంతా ఇంతా కాదంటున్నారు. ఏకంగా చంద్రబాబును వ్యతిరేకిస్తూ తన క్యాడర్‌ను రంగంలోకి దించి దిష్టిబొమ్మలు తగులపెట్టడం, ఫ్లెక్సీలు చించడం, చంద్రబాబు, లోకేశ్‌పై దూషణలకు దిగారంటూ గుర్తు చేస్తున్నారు.అలాగే పీలా శ్రీనివాసరావు కూడా గత కార్పొరేషన్ ఎన్నికలకు ముందు పలువురు కార్పొరేటర్లకు ఫండింగ్ చేసి చీటికి మాటికి రెచ్చిపోయేవారట. అప్పట్లో పార్టీ పరిస్థితుల దృష్ట్యా నేతలంతా సర్ధుకుపోయారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. టీడీపీ అధికారంలో ఉన్నా, విపక్షంలో ఉన్నా సరే పీలా సోదరులు ఏ మాత్రం మారడం లేదని తెలుగు తమ్ముళ్లు తలలు పట్టుకుంటున్నారట. చీటికి..మాటికి అలక పాన్పు ఎక్కడం.. లేకుంటే, సహనం కొల్పోయి, కోపంతో పక్కవారిపై అరవడం వీళ్లకు అలవాటుగా మారిందని గుసగుసలు పెట్టుకుంటున్నారట.తండ్రి మహలక్ష్మీ నాయుడు పార్టీకి వీర విధేయుడని..కుమారులకు అవకాశాలు ఇస్తే ఇలా రోడ్ల మీద వీరంగం వేసి పార్టీని బజారుకు ఈడుస్తున్నారని మండిపడుతున్నారు పలువురు తెలుగు తమ్ముళ్లు. ఈ అన్నదమ్ముల వ్యవహార తీరు ఎప్పుడు మారుతుందో..తమకు ఎప్పుడు ఈ తలపోటు తప్పుతుందోనని రగిలిపోతున్నారట టీడీపీ లీడర్లు.

# అనంతలో ఏరోస్పేస్ సెంటర్

అనంతపురం, జనవరి 29, ఆంధ్రప్రదేశ్‌లో విమానాల తయారీ కేంద్రం ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి. బ్రెజిల్‌కు చెందిన ఎంబ్రాయెర్ సంస్థ అదానీ ఏరోస్పేస్‌తో కలిసి ఇక్కడ తయారీ కేంద్రాన్ని నెలకొల్పేందుకు ఆసక్తి చూపుతోంది. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో భారీ పారిశ్రామిక పార్కులు, భూసేకరణ ప్రక్రియలు వేగవంతమయ్యాయి. ఈ ప్రాజెక్టుల రాకతో రాష్ట్రానికి రూ. వేల కోట్ల పెట్టుబడులను, వేలాది ఉద్యోగాలను తెచ్చే అవకాశం ఉంది అంటున్నారు.. అదానీ ఏరోస్పేస్‌తో బ్రెజిల్‌కు చెందిన ఎంబ్రాయెర్ సంస్థ ఒప్పందం చేసుకుంది. ఎంబ్రాయెర్‌కు వ్యాపార, వాణిజ్య, సైనిక విమానాలు, విడిభాగాల తయారీలో మంచి పేరుంది. ఈ సంస్థ దేశంలో విమానాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌తో పాటు గుజరాత్ రేసులో ఉన్నాయి. ఏపీ ప్రభుత్వం పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన భూములను అందించడానికి సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ కొత్త పరిశ్రమ ద్వారా రాష్ట్రానికి వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించి వచ్చే నెలలో ఈ ప్రాజెక్టుపై క్లారిటీ వస్తుందని చెబుతున్నారు. ఎంబ్రాయెర్ సంస్థ విమానాలు, విమానాల విడిభాగాల తయారీలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది.ఏపీలో ఈ విమానాల తయారీ కేంద్రం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ వస్తే కనుక.. అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోందట. ఈ విమానాల తయారీ కేంద్రం కోసం అనంతపురం జిల్లాలో ఖాళీగా ఉన్న భూములను కేటాయించాలని ప్రతిపాదనలు వచ్చాయి. ఇప్పటికే ఈ ప్రాంతాన్ని విమానల తయారీ కేంద్రంగా మార్చాలని ప్లాన్ చేశారు. బెంగళూరుకు సమీపంలో ఉండటం ఈ ప్రాంతానికి ఒక పెద్ద ప్లస్ పాయింట్. సరళ ఏవియేషన్స్ సంస్థ ఎలక్ట్రికల్ వర్టికల్ టేకాఫ్‌కు ల్యాండింగ్ విమానాలను (రూ.1,300 కోట్ల పెట్టుబడితో 500 ఎకరాల్లో 6 సీటర్ల విమానాలు) తయారు చేయనుంది. వీటిని 'స్కై ఫ్యాక్టరీ'గా అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుతో స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయి. 2029 నాటికి ఎయిర్ ట్యాక్సీలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్లాన్ చేశారు. అదానీ గ్రూప్, బ్రెజిలియన్ ఏరోనాటిక్స్ మేజర్ ఎంబ్రేర్ మంగళవారం వ్యూహాత్మక సహకారాన్ని ప్రకటించాయి. భారతదేశం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పౌర విమానయాన మార్కెట్లలో ఒకటి. ఈ భాగస్వామ్యం చిన్న, మధ్య తరహా నగరాలకు ఎయిర్ కనెక్టివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మంగళవారం దేశ రాజధానిలోని పౌర విమానయాన మంత్రిత్వ శాఖలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ భాగస్వామ్యాన్ని ప్రకటించారు. పౌర విమానయాన కార్యదర్శి సమీర్ కుమార్ సిన్హా మాట్లాడుతూ.. ఈ సహకారం కేవలం ప్రాంతీయ విమానాలను అసెంబుల్ చేయడానికి మాత్రమే పరిమితం కాదని అన్నారు.ప్రగతిశీల సాంకేతిక బదిలీ, నైపుణ్య అభివృద్ధి, బలమైన సప్లయ్ చైన, భారతదేశాన్ని ప్రాంతీయ విమానాలకు నమ్మకమైన తయారీ కేంద్రంగా మార్చడం కూడా ఇందులో ఉన్నాయి. అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ డైరెక్టర్ జీత్ అదానీ మాట్లాడుతూ.. ఎంబ్రేర్ సహకారంతో భారతదేశంలో ప్రాంతీయ విమానాల తయారీ కర్మాగారం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంబ్రేర్ 150 సీట్ల వరకు వాణిజ్య జెట్‌లను తయారు చేస్తుంది. ఈ భాగస్వామ్యంతో భారత విమానయాన రంగంలో ఇప్పటికే బలమైన ఉనికిని కలిగి ఉన్న అదానీ గ్రూప్, భారతదేశంలో విమానాల తయారీ రంగంలోకి ప్రవేశిస్తోంది. దేశంలో ప్రాంతీయ రవాణా విమానాల కోసం రెండు కంపెనీలు తుది అసెంబ్లీ లైన్ ను కూడా ఏర్పాటు చేస్తాయి.అయితే ఈ సంస్థ తమ తయారీ యూనిట్‌లను ఆంధ్రప్రదేశ్, గుజరాత్ లలో పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే భోగాపురంలో ఎంబ్రాయర్ ఫ్యాక్టరీ పెట్టాలని ఏపీ ప్రయత్నం చేస్తోంది. భూమి, మౌలికసదుపాయాలను కల్పిస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంబ్రాయర్ కి ఆఫర్ ఇచ్చింది. భోగాపురంలో ఎంఆర్ ఓ, ఏరోస్పేస్ క్లస్టర్లను కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉంది.ఏపీ ప్రభుత్వం శ్రీ సత్యసాయి జిల్లాలో ఒక భారీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ పార్కు కోసం మొత్తం 20 వేల ఎకరాల భూమిని కేటాయించనున్నారు. ఇందులో ఇప్పటికే లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు కేటాయించిన 8,844 ఎకరాల భూమి కూడా ఉంది. ఈ భూములను కొడికొండ చెక్‌పోస్టు దగ్గర అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పరిధిలో ఉన్న భూములను వెనక్కు తీసుకునే ప్రయత్నాలు విజయవంతమయ్యాయని తెలుస్తోంది.. ఈ భూసేకరణ ప్రక్రియ దాదాపు పూర్తయింది. ఇప్పటికే చుట్టుపక్కల మండలాల్లో భూసేకరణ ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది.

# నిధుల కోసం ఢిల్లీకి జనసేనాని

కాకినాడ, జనవరి 29, ఏపీ ఉప ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన తర్వాత జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎక్కువగా రాష్ట్రంలోనే ఉండి తన శాఖల పనులను పర్యవేక్షిస్తున్న విషయం తెలిసిందే. దాదాపు గత ఇరవై నెలల కాలంలో ఒకటి రెండు సందర్భాలు తప్ప ఆయన ఢిల్లీ వెళ్లలేదు. పరిపాలనపై పూర్తి పట్టు సాధించాలనే ఉద్దేశంతో శాఖల పనితీరును దగ్గరుండి చూసుకుంటూ నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. ఇదిలా ఉండగా, మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు మంత్రి నారా లోకేష్ తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తూ కేంద్ర మంత్రులతో సమావేశమై రాష్ట్రానికి అవసరమైన నిధుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈసారి పవన్ కళ్యాణ్ కూడా ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారనే వార్త రాజకీయ వర్గాల్లో ఆసక్తిని కలిగిస్తోంది. కేంద్ర బడ్జెట్ సమావేశాల మధ్యలో ఆయన పర్యటన ఉండబోతుందని జనసేన లోక్‌సభాపక్ష నేత బాలశౌరి వెల్లడించారు. ఈ పర్యటనలో పవన్ కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల మంత్రులతో విడిగా భేటీ అయ్యి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అవసరమైన నిధులపై చర్చించనున్నారని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధానిగా నిర్ణయించిన అమరావతి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని కేంద్రం నుంచి రాబట్టడం ఆయన ప్రధాన లక్ష్యంగా ఉండనుందని చెప్పారు.అమరావతితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి అదనపు నిధులు అవసరమని పవన్ కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నారని జనసేన వర్గాలు పేర్కొంటున్నాయి. దేశ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హోంమంత్రి అమిత్ షా తో పవన్‌కు ఉన్న సాన్నిహిత్యాన్ని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం వినియోగించుకుంటారని పార్టీ నేతలు భావిస్తున్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉన్నందున ఈ పర్యటన ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంటోంది.ఇటీవల కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో కూడా జనసేన తన అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తం చేసింది. ఆ సమావేశంలో బాలశౌరి మాట్లాడుతూ అమరావతికి చట్టబద్ధత కల్పించేలా కేంద్రం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే యువతలో పెరుగుతున్న డ్రగ్స్ సమస్యపై తల్లిదండ్రుల్లో ఉన్న ఆందోళనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. డ్రగ్స్ నియంత్రణతో పాటు సోషల్ మీడియా దుర్వినియోగంపై కఠిన చట్టాలు అవసరమని, వీటిపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని జనసేన అభిప్రాయపడింది.అదేవిధంగా జల జీవన్ మిషన్ కింద




ప్రతి గ్రామానికి తాగునీరు అందించే లక్ష్యంతో అన్ని జిల్లాలకు సరిపడా నిధులు కేటాయించాలని కోరింది. ఆక్వా కల్చర్ రంగంపై అమెరికా విధిస్తున్న పన్నుల ప్రభావం తీవ్రంగా ఉందని, ఆక్వా రైతుల సమస్యలపై పార్లమెంట్‌లో విస్తృత చర్చ జరిపి పరిష్కారం చూపాలని జనసేన కేంద్రాన్ని అభ్యర్థిస్తోంది. ఈ అన్ని అంశాలతో పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటన రాష్ట్ర భవిష్యత్తుకు కీలకంగా మారనుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌తో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాల గురించి అశ్వినీ వైష్ణవ్‌తో చర్చించిన పవన్ కల్యాణ్ పిఠాపురంలో రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. రైల్ ఓవర్ బ్రిడ్జి లేని కారణంగా అనేక ఇబ్బందులు ప్రజలు పడుతున్నారని పవన్ కల్యాణ్ కేంద్ర మంత్రికి తెలిపారు. మరొకవైపు పిఠాపురం రైల్వేస్టేషన్‌ను మోడల్ రైల్వేస్టేషన్‌గా అభివృద్ధి చేయాలని వినతి పత్రాన్ని అందచేశారు. కాకినాడ–పిఠాపురం మధ్య రైల్వే అనుసంధానం పెంచాలని కోరిన పవన్ కల్యాణ్ దీనివల్ల పిఠాపురం నియోజకవర్గం కనెక్టివిటీ పెరుగుతుందని చెప్పారు. దీంతో పాటు రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టుల గురించి కూడా చర్చించారు.సేతు బంధన్ పథకం కింద మంజూరు చేసిన రోడ్డు ఓవర్ బ్రిడ్జిని పీఎం గతిశక్తి పథకం పరిధిలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఇది 2030 జాతీయ రైల్ ప్రణాళికకు అనుగుణంగా లెవల్ క్రాసింగులు తొలగించేందుకు, ట్రాఫిక్ నియంత్రణకు సహకరిస్తుందని తెలిపారు. పిఠాపురం ఆధ్యాత్మికంగా ముఖ్య పట్టణం అయినందున రైల్వే స్టేషన్ ను అమృత్ స్కీం కింద మోడల్ రైల్వే స్టేషన్ గా అభివృద్ధి చేయాలని కోరారు. అష్టాదశ శక్తిపీఠం, శ్రీ పాద శ్రీ వల్లభ స్వామి కొలువైన క్షేత్రం పిఠాపురంలో ఉన్నందున దర్శనం నిమిత్తం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించాలని విన్నవించారు. వీటితోపాటు రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న పలు రైల్వే ప్రాజెక్టుల గురించి పవన్ కళ్యాణ్ చర్చించారు. అశ్విని వైష్ణవ్ గారు సానుకూలంగా స్పందించినందుకుపవన్ కళ్యాణ్ గారు కృతజ్ఞతలు తెలిపారు.

# జూన్ 26న భోగాపురం ఎయిర్ పోర్ట్ రెడీ

విజయనగరం, జనవరి 29, ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్. ఏపీలో ఇప్పటికే చాలా ఎయిర్‌పోర్టులు అందుబాటలో ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కడప, కర్నూలు, రాజమండ్రి వంటి జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. త్వరలో మరో కొత్త ఎయిర్‌పోర్ట్ ఏపీ ప్రజలకు అందుబాటులోకి రానుంది. దీని వల్ల ప్రధానంగా ఉత్తరాంధ్ర ప్రజలకు భారీ లబ్ది చేకూరనుంది. ప్రయాణ సౌకర్యంతో పాటు ఎయిర్‌పోర్ట్ వల్ల రవాణా సౌకర్యాలు పెరగడం వల్ల కొత్త కంపెనీలు రానున్నాయి. దీంతో హోటళ్లు, లాజిస్టిక్ వ్యాపారం పెరిగి స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇప్పటికే ఈ ఎయిర్‌పోర్ట్ పనులు పూర్తవ్వగా.. ఏప్రిల్‌లో ప్రారంభించనున్నారు. ఇప్పటికే ట్రయల్ రన్స్ పూర్తయ్యాయి.భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఎప్పుడు ప్రారంభం అవుతుందనే దానిపై కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు క్లారిటీ ఇచ్చారు. జూన్ 26న భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. జనవరి 1వ తేదీన ట్రయల్ రన్ కింద తొలి విమానం ల్యాండ్ అయినట్లు తెలిపారు. ఈ ట్రయల్ రన్‌లో భాగంగా ఢిల్లీ నుంచి ఇండిగో విమానం భోగాపురంకు చేరుకుంది. ఈ విమానంలో రామ్మోహన్ నాయుడితో పాటు ఎంపీలు, విమానయాన సంస్థ ఉన్నతాధికారులు ప్రయాణించారు. ఈ ఎయిర్‌పోర్ట్ పనులు దాదాపు అన్నీ పూర్తయ్యాయని, ప్రారంభించేందుకు పనులు వేగంగా జరుగుతున్నాయని తాజాగా రాహ్మోహన్ నాయుడు అన్నారు. అటు భారత్‌లో విమానాల తయారీకి బ్రెజిల్ విమాన తయారీ సంస్థ ఎంబ్రాయర్ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఏపీ, గుజరాత్‌లో తయారీ యూనిట్లను ఏర్పాటు చేయనుంది. ఈ క్రమంలో భోగాపురంలో చేత యూనిట్‌ను ఎంబ్రాయ్ సంస్థ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. భూమి కేటాయించడంతో పాటు మౌలిక సదుపాయాల కోసం వసతులు కల్పిస్తామని ప్రభుత్వం ఆఫర్ ఇచ్చిందిఎంబ్రాయర్ సంస్థ చిన్న, మధ్యస్థ, సైనిక, ట్రాన్స్‌పోర్ట్ విమానాలను తయారు చేయనుంది. దీంతో భోగాపురంలో మెయింటనెన్స్ రిపేర్ అండ్ ఓవర్ హాల్, ఏరోస్పేస్ కస్టర్లు ఏర్పాటు చేసేలా ఏపీ ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. భోగాపురంలో ఇది ఏర్పాటు చేస్తే మరింత ప్రయోజనం జరగనుంది. భారత్‌లో ఎంబ్రాయర్ సంస్థ విమాన తయారీ యూనిట్లను ఏర్పాటు చేయనుండంపై రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. భారత్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం శుభపరిణామమని తెలిపారు. భారత్ విమానయాన రంగంలో ఇదొక కీలక మైలురాయిగా పేర్కొన్నారు.ఈ భూముల్లో విమానాల తయారీ ప్రాజెక్టును కూడా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ పారిశ్రామిక పార్కుకు భూములు చాలా అనుకూలమైన ప్రదేశంలో ఉన్నాయి. ఇవి జాతీయ రహదారికి దగ్గరగా ఉన్నాయి.. అలాగే బెంగళూరు దేవనహల్లి అంతర్జాతీయ విమానాశ్రయానికి కూడా సమీపంలోనే ఉన్నాయి. ఈ కారణాల వల్ల రవాణా సౌకర్యం చాలా బాగుంటుందని చెబుతున్నారు. మొత్తం మీద విమానాల తయారీ కేంద్రాలు కనుక ఏర్పాటు చేస్తే.. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు దశ తిరిగినట్లే.

# మూడేళ్ల ముందు నుంచే అభ్యర్థులు

కడప, జనవరి 29, వైసీపీ అధినేత వైఎస్ జగన్ నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టారు. ముందుగా కడప జిల్లాలో పట్టు మళ్లీ పెంచుకునే ప్రయత్నంలో పడ్డారు. గత ఎన్నికల్లో కడప జిల్లాలో కేవలం మూడు నియోజకవర్గాల్లో మాత్రమే వైసీపీ గెలిచింది. మొత్తం పది నియోజకవర్గాలుండగా అందులో మూడింటిలోనే విజయం సాధించడం జగన్ పై ఉన్న వ్యతిరేకతకు కారణమయింది. అయితే కడప జిల్లాలో ఓటమికి అనేక కారణాలున్నాయి. వాటిని ఒక్కొక్కటిగా తొలగించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మైదుకూరు నియోజకవర్గంలో ఈసారి కొత్త ట్రెండ్ కు తెరలేపుతున్నారు. మైదుకూరు నియోజకవర్గం అంటే తొలి నుంచి కాంగ్రెస్ తర్వాత వైసీపీకి బలం ఉన్న ప్రాంతం. అక్కడ ఓటు బ్యాంకు ఎక్కువగా యాంటీ టీడీపీ ఉన్నట్లు అనేక ఫలితాలు వెల్లడించాయి.అయితే 2024 ఎన్నికల ఫలితాలు మాత్రం వైసీపీని దెబ్బతీశాయి. ఇందులో మరొక కోణం కూడా ఉంది. అదే సామాజికవర్గం కోణం. మైదుకూరు నియోజకవర్గంలో మొదటి నుంచి రెడ్డి సామాజికవర్గం నేతలే ఎన్నికవుతూ వస్తున్నారు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం తొలిసారి యాదవ సామాజికవర్గానికి చెందిన టీడీపీ నేత పుట్టాసుధాకర్ యాదవ్ కు మైదుకూరు ప్రజలు అండగా నిలిచారు. 1955లో ఏర్పడిన ఈ నియోజకవర్గంలో ఇప్పటి వరకూ పదిహేను సార్లు ఎన్నికలు జరిగితే పథ్నాలుగు సార్లు రెడ్డి సామాజికవర్గం నేతలే ఎన్నికయ్యారు. అయితే మొన్నటి ఎన్నికల్లో రెడ్డి యేతర సామాజికవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయి రికార్డు బ్రేక్ చేశారు. బీసీల్లోనూ యాదవులు ఎక్కువగా ఉండటంతో అక్కడ గెలుపు సాధ్యమయిందిదీంతో వచ్చే ఎన్నికల్లోనూ జగన్ యాదవ సామాజికవర్గానికి చెందిన నేతకే టిక్కెట్ ఇచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. కడప పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడు శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్క బీసీకి కూడా టిక్కెట్ ఇవ్వకపోడం ఓటమికి కారణంగా జగన్ గుర్తించారు. కడప పట్టణ నియోజకవర్గం మాత్రం ముస్లిం మైనారిటీలకు ఇస్తూ వస్తున్నారు. మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో రెడ్డి సామాజికవర్గానికే కేటాయిస్తూ వస్తున్నారు. దీంతో ఈ సారి ఆ విధానాన్ని మార్చి మైదుకూరులో బీసీని పోటీ చేయించాలన్న ఉద్దేశ్యంతో జగన్ ఉన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న రమేష్ యాదవ్ ను ఈసారి మైదుకూరు నుంచి పోటీ చేయించాలన్న ఉద్దేశ్యంతో ఉన్నారని తెలిసింది. రమేష్ యాదవ్ సొంత గ్రామం కూడా అదే నియోజకవర్గం పరిధిలో ఉండటంతో ఈ సారి ముందుగానే అక్కడ అభ్యర్థిని జగన్ ఫిక్స్ చేశారని, రమేష్ యాదవ్ కు కూడా చెప్పడంతో ఆయన మైదుకూరు నియోజకవర్గంపై ఫోకస్ పెట్టారట.

# మళ్లీ వచ్చేది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే

## ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్

కైకలూరు, కైకలూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గోన్నారు.కైకలూరు సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, అధ్యక్షతన జరిగిన సమావేశానికి పార్లమెంట్ ఇంచార్జ్ కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ హాజరయ్యారు.మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కమిటీల నిర్మాణం. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్క కార్యకర్తకు భవిష్యత్తులో తోడుగా ఉంటాం. కమిటీల నిర్మాణం పూర్తయిన తర్వాత అందరికీ ఇన్సూరెన్స్ మరియు ఐడి కార్డ్స్ అందించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులు, కార్యకర్తలపై, సోషల్ మీడియా సైనికులపై అక్రమ కేసులు నమోదు చేస్తూ... చంద్రబాబు నాయుడు, లోకేష్ అమలు చేస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగం ద్వారా అరాచక పాలన కొనసాగిస్తున్నారు.ఇటువంటి పరిస్థితుల్లో పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా నిలవడంతో పాటు... పంచాయతీ, గ్రామస్థాయిలో కమిటీ లను త్వరితగతిన పూర్తి చేసి... ప్రజల్లోకి పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు.గ్రామాల్లో పార్టీని మరింత పటిష్టం చేసి... రానున్న రోజుల్లో వైయస్ జగన్ గారిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతీ కార్యకర్త చేయాలని పిలుపునిచ్చారు.

## ఉగాదికి ఇళ్ల పూర్తి లక్ష్యం--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 29:?జిల్లాలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి మున్సిపల్ కమిషనర్లు, డీఎల్డివోలు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉగాది నాటికి 10,178 ఇళ్లను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకొని పనుల్లో వేగం పెంచాలని సూచించారు. బేస్‌మెంట్, లెంటల్, రూఫ్ స్థాయిలో ఉన్న అన్ని ఇళు గడువులో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0, పీఎమ్ జన్మన్ పథకాల కింద మంజూరైన ఇళ్లను వంద శాతం గ్రౌండింగ్ చేయాలని, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల్లో ఉన్న పెండింగ్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలని తెలిపారు.

## నేడు ఉద్యోగుల సమస్యల పరిష్కార కార్యక్రమం--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 29 :రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నేడు (జనవరి 30) ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్



హాలులో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కరించగల సమస్యలపై అర్జీలు స్వీకరించి 15 రోజుల్లో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇంక్రిమెంట్లు, స్పెషల్ గ్రేడ్‌లు, కార్యాలయ మౌలిక సదుపాయాలు, మహిళా ఉద్యోగుల సమస్యలతో పాటు పెండింగ్ క్రమశిక్షణ కేసులపై అర్జీలను కూడా పరిశీలిస్తామని తెలిపారు. ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జిల్లా అధికారులందరూ తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.

## నంద్యాల క్రీడాకారిణి పల్లవికి జాతీయస్థాయి రజత పతకం--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 29-నంద్యాల కు చెందిన క్రీడాకారిణి పల్లవి హర్యానా రాష్ట్రం ఫరీదాబాద్ లో నిర్వహించిన 34వ జాతీయ క్లాసిక్ బెంచ్ ప్రెస్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ లో జూనియర్ విభాగం 43 కేజీల కేటగిరీలో ద్వితీయ స్థానం సాధించి రజత పతకం అందుకుంది. ఈ పోటీలను పవర్ లిఫ్టింగ్ ఇండియా నిర్వహించింది. ఈ సందర్భంగా నంద్యాల క్రీడా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పల్లవిని ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఒలింపిక్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్ శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ పల్లవి గతంలో కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రతిభ కనబరచినట్లు తెలిపారు. నిరంతర సాధనతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మహేష్ పాల్గొన్నారు.



## ఆస్తి పన్ను వసూళ్లకు మున్సిపాల్టీ ప్రత్యేక చర్యలు--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 29-నంద్యాల మున్సిపాల్టీ పరిధిలో ఆస్తి పన్ను బకాయిలు భారీగా పేరుకుపోయాయి. అర్ధవార్షిక పన్నుల గడువు ముగియడంతో మున్సిపల్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది యుద్ధప్రాతిపదికన పన్ను వసూళ్లు చేపడుతున్నారు. ప్రత్యేక బృందాలుగా విడిపోయి ఇంటింటా, దుకాణాల వద్దకు వెళ్లి బకాయిలు చెల్లించాలని తెలియజేస్తున్నారు. ఆస్తి పన్ను, కుళాయి పన్ను, వాణిజ్య పన్నులు బకాయిలుగా పేరుకుపోవడంతో మున్సిపాల్టీ నిధులపై ప్రభావం పడుతూ అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడుతున్నట్లు అధికారులు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ బి శేషన్న ఆదేశాల మేరకు ఉ



ద్యోగులు, సచివాలయ సిబ్బందిని బృందాలుగా ఏర్పాటు చేసి బకాయిదారుల వద్దకు పంపించారు. ప్రతి బకాయిదారి వద్ద బకాయి మొత్తం, వడ్డీ వివరాలు, చెల్లించాల్సిన గడువును స్పష్టంగా వివరించారు. రోజూ ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం వరకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పన్ను వసూలు చేస్తున్నారు. అధికంగా బకాయిలు ఎందుకు పేరుకుపోయాయనే అంశాన్ని కూడా నమోదు చేసుకుంటున్నారు. లక్షల రూపాయల మేర బకాయిలు ఉన్న ప్రాంతాల్లో స్వయంగా మున్సిపల్ కమిషనర్ బి శేషన్న పాల్గొని పన్ను వసూళ్లను పర్యవేక్షించారు. మధ్యాహ్నం సమయంలో రెవెన్యూ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు ఫోన్ కాల్స్, సందేశాల ద్వారా కూడా బకాయిదారులకు సమాచారం అందిస్తున్నారు. బకాయిదారులు అందుబాటులో లేకపోతే వారి ఇళ్ల తలుపుల వద్ద నోటీసులు అతికిస్తున్నారు. కమిషనర్ వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విక్రమ్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## దేశ భవిష్యత్‌కు భాజపానే భరోసా--




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 29 :-దేశ భవిష్యత్‌కు భరోసా ఇచ్చే సుస్థిరమైన పాలన భాజపాతోనే సాధ్యమని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. దయాకర్ రెడ్డి అన్నారు. బనగానపల్లె లో గురువారం బనగానపల్లె అసెంబ్లీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యవర్గ సభ్యులు, నాయకులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత 11 ఏళ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత సహా అన్ని వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని తెలిపారు. మౌలిక వసతులు, రహదారులు, జాతీయ రహదారులు, విద్యుత్, డిజిటల్ సేవల విస్తరణతో దేశం కొత్త దశలోకి అడుగుపెట్టిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి విశేష గుర్తింపు



లభించిందని, అంతర్జాతీయంగా భారత్ ఆర్థిక, రాజకీయ శక్తిగా ఎదిగిందన్నారు. రాష్ట్రంలో అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా సాగుతున్నాయని చెప్పారు. ఈ అభివృద్ధిని ప్రజలకు స్పష్టంగా వివరించే బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. భాజపా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు, జిల్లా కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రాంతి నగర్‌లో కుక్కల టీకాలు--

### కమిషనర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ర్యాబీస్ వ్యాక్సినేషన్ ప్రారంభం---



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 29-పట్టణంలోని క్రాంతి నగర్ ప్రాంతంలో వీధి కుక్కల సమస్యపై మున్సిపాలిటీ బలమైన చర్యలు చేపట్టింది. ప్రజల నుంచి అధికంగా ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న గురువారం క్రాంతి నగర్‌కు వెళ్లి, కుక్కల ర్యాబీస్ వ్యాక్సినేషన్ ప్రక్రియను దగ్గరుండి పరిశీలిస్తూ స్వయంగా ప్రారంభించారు. కుక్కలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అక్కడికక్కడే ర్యాబీస్ టీకాలు వేయించి, టీకా వేసిన కుక్కలను అదే ప్రాంతంలో తిరిగి వదులుతున్నట్లు కమిషనర్ తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా కొనసాగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతి వారం బుధవారం, గురువారం, శుక్రవారం రోజుల్లో ర్యాబీస్ వ్యాక్సినేషన్ నిర్వహిస్తామని, సోమవారం, మంగళవారం, శనివారం రోజుల్లో కుక్కల నియంత్రణ చర్యలు, ఆపరేషన్లు కొనసాగుతాయని వెల్లడించారు. కుక్కల సమస్యను శాస్త్రీయంగా, మానవీయంగా పరిష్కరించడమే మున్సిపాలిటీ లక్ష్యమని తెలిపారు. క్రాంతి నగర్‌తో పాటు పట్టణంలోని ఇతర ప్రాంతాల్లో కుక్కలు అధికంగా ఉన్న ప్రాంతాల వివరాలను ప్రజలు శానిటేషన్ సూపర్వైజర్ మురళీధర్, ఇన్‌స్పెక్టర్లు లక్ష్మినారాయణ, శివప్రసాద్ రెడ్డి లేదా ఇతర మున్సిపల్ సిబ్బందికి వెంటనే తెలియజేయాలని కమిషనర్ కోరారు. ప్రజల సహకారంతో వీధి కుక్కల సమస్యను సమర్థవంతంగా నియంత్రిస్తామని ఆయన తెలిపారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు---



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 29-రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాల మేరకు నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్ భాషా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నంద్యాల పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద ఆటో డ్రైవర్లు, వాహనదారులు, ప్రజలను సమావేశపరిచి దృశ్య మాధ్యమాలు, గోడ ప్రతుల ద్వారా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. మోటార్ సైకిల్‌పై ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, డ్రైవర్ ఇరువైపులా ప్రయాణికులను కూర్చోబెట్టరాదన్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అపరిమిత వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని ప్రజలను కోరారు.

## ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె-- సీఐటీయు--




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 29-నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సీఐటీయు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నకు, సివిల్ సప్లై స్టాక్ పాయింట్ ఇన్‌చార్జి ప్రసాద్‌కు సమ్మె నోటీసులు అందజేశారు. నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికుల హక్కులు కోల్పోతున్నాయని, పని గంటలు పెరిగి శ్రమ దోపిడీ జరుగుతోందని నాయకులు అన్నారు. మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, సివిల్ సప్లై హమాలీ కార్మికుల పెండింగ్ పీఎఫ్ కేసులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12 సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

## 226 రోజుల తర్వాత బయటకు చెవిరెడ్డి

విజయవాడ, జనవరి 29,అక్రమ మద్యం కేసులో జఅఖ నేత, చంద్రగిరి మాజీ ఓఒం చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి భారీ ఊరట లభించింది. ఫిజియోథెరపి చేయించుకునేందుకు ంఅః కోర్టు అనుమతినివ్వడంతో ఈ ఊరట దక్కిందిఅక్రమ మద్యం కేసులో జఅఖ నేత, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఊరట లభించింది. ంఖ ఏపీ హైకోర్టు జనవరి 29 గురువారం చెవిరెడ్డికి బెయిల్ మంజూరు చేసింది. భాస్కర్‌రెడ్డితో పాటు సజ్జల శ్రీధర్‌రెడ్డి, వెంకటేష్ నాయుడులకు కూడా బెయిల్ ఇచ్చింది. ంఖలో వేల కోట్ల మద్యం కుంభకోణం జరిగిందని, అందులో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాత్ర కూడా ఉందంటూ 2025 జూన్17న సిట్ అధికారులు బెంగుళూరులో ఆయన్ను అరెస్ట్ చేశారు. విజయవాడ జిల్లా జైల్లో ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫిజియోథెరపి చేయించుకునేందుకు ంఅః కోర్టు అనుమతినిచ్చింది. తాను వెన్ను నొప్పితో బాధపడుతున్నానని.. ఉండవల్లిలో ఉన్న మంతెన సత్యనారాయణరాజు ప్రకృతి చికిత్సాలయంలో వైద్యం చేయించుకునేందుకు అనుమతి మంజూరు చేయాలని చెవిరెడ్డి పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన కోర్టు..15 రోజుల పాటూ వైద్యం చేయించుకునేందుకు అనుమతి ఇస్తూ ఆదేశాలు ఇచ్చింది. 226 రోజుల తర్వాత బెయిల్ ద్వారా చెవిరెడ్డికి ఊరట లభించిందిజఅఖ ప్రభుత్వం మద్యం పాలసీలను మార్చి , నిర్దిష్ట బ్రాండ్ లకు అనుకూలంగా చర్యలు తీసుకున్నారని, దీని ద్వారా కిక్ బ్యాక్ లు సేకరించారనే ఆరోపణలొచ్చాయి. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆయన అనుచరులు 2024 ఎన్నికల సమయంలో 250 కోట్ల రూపాయల అక్రమ నగదును రవాణా చేశారని, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మరియు ఆయన అనుచరులు 2024 ఎన్నికల సమయంలో రూ. 250 కోట్ల అక్రమ నగదును రవాణా చేశారని, దీనికి ప్రధాన ఆరోపితుడు రాజ్ కాసిరెడ్డి నుంచి నిధులు వచ్చాయని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ తెలిపింది

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**